క్లుప్తంగా

కల్యాణలక్ష్మి చెక్కుల పంపిణీ



బయ్యారం: మండలంలోని పలు గ్రామాలకు చెందిన 61మంది లబ్ధిదారులకు కల్యాణలక్ష్మి చెక్కులను ఇల్లెందు ఎమ్మెల్యే కోరం కనకయ్య బుధవారం బయ్యారంలో పంపిణీ చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం ప్రజల సంక్షేమం కోసం పాటుపడుతుందన్నారు. అనంతరం బయ్యారం పెద్ద చెరువు నీటిని ఎమ్మెల్యే విడుదల చేశారు. రైతులతో కలిసి కాల్వలను పరిశీలించారు. కార్యక్రమంలో తహసీల్దార్ విజయ, ఎంపీడీఓ దైవాదీనం, నాయకులు పాల్గొన్నారు.

ఉట్ల పండుగ



మహబూబాబాద్ రూరల్/గూడూరు: శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకల్లో భాగంగా జిల్లా కేంద్రంలోని శ్రీవేణుగోపాలస్వామి దేవాలయం ఎదుట బుధవారం రాత్రి ఉట్లు కొట్టే ఉత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. గూడూరు మండల కేంద్రంలోని లక్ష్మీనారాయణస్వామి ఆలయంలో ఉట్ల పండుగను నిర్వహించారు.

దాతలు సహకరించాలి



మహబూబాబాద్ అర్బన్: ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేయాలని నామిరెడ్డి సీతారాంరెడ్డి అన్నారు. మానుకోట మున్సిపల్ పరిధిలోని జమాండ్లపల్లి ప్రభుత్వ పాఠశాలకు బుధవారం సీతారాంరెడ్డి తల్లిదండ్రులు నామిరెడ్డి పార్వతమ్మ–వెంకట్‌రెడ్డి జ్ఞాపకార్థం రూ.50వేల విలువైన వాటర్ ప్లాంటును సీతారాంరెడ్డి అందజేశారు. హెచ్‌ఎం వెంటేశ్వర్లు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

డీఈఓను కలిసిన ఎంఈఓ



నెల్లికుదురు: జిల్లా విద్యాశాఖ అధికారిగా బాధ్యతలు చేపట్టిన రాజేశ్వర్‌ను జిల్లా కార్యాలయంలో బుధవారం నెల్లికుదురు ఎంఈఓ గుగులోతు రాము కలిసి పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలిపారు.

దర్గాలో ఉర్సు ఉత్సవాలు



కేసముద్రం: కేసముద్రంవిలేజ్‌లోని అమీరొద్దీన్ బాబా దర్గాలో ఉర్సు ఉత్సవాలను బుధవారం భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. ఎమ్మెల్యే భూక్య మురళీనాయక్, ఉమ దంపతులు హాజరై, దర్గాలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు నాగేశ్వర్‌రావు, నాయకులు వెంకన్న, శ్రీనివాస్‌రెడ్డి, బైరువెంకన్న పాల్గొన్నారు.

గుర్తుతెలియని వ్యక్తి మృతి



మహబూబాబాద్ రూరల్: గుర్తు తెలియని వ్యక్తి మృతిచెందిన సంఘటన మహబూబాబాద్ జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ జనరల్ ఆస్పత్రిలో బుధవారం రాత్రి చోటుచేసుకుంది. టౌన్ పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. ఓ గుర్తుతెలియని వ్యక్తి మహబూబాబాద్ ప్రభుత్వ జనరల్ ఆస్పత్రి ఆవరణలో అపస్మారక స్థితిలో పడి ఉన్నాడని రోగుల బంధువులు ఆస్పత్రి సిబ్బందికి తెలియజేశారు. వారు వెంటనే స్పందించి ఆయనను ఆస్పత్రిలోకి తీసుకువచ్చి చికిత్స అందిస్తుండగా కొంత సమయం తరువాత మృతిచెందాడు. మృతుడి వద్ద ఎలాంటి ఆధారాలు లేకపోవటంతో టౌన్ పోలీసులకు సంచారం ఇచ్చి గుర్తు తెలియని వ్యక్తి మృతదేహాన్ని పోస్టు మార్టం గదిలో భద్రపరిచారు. ఎవరైనా అతడిని గుర్తుపడితే 87126 56931 కు తెలియజేయాలని పోలీసులు పేర్కొన్నారు.

దరఖాస్తుల స్వీకరణ

కురవి/డోర్నకల్/కేసముద్రం: తెల్లరేషన్ కార్డు లేక రుణమాఫీ పొందలేని వారి కోసం వ్యవసాయ అధికారులు బుధవారం నుంచి సర్వే నిర్వహిస్తున్నారు. మండలంలోని గ్రామాల్లో వ్యవసాయ అధికారులు రైతుల ఇళ్లకు వెళ్లి సర్వే నిర్వహించారు. అనంతరం దరఖాస్తులను స్వీకరించారు.

వీరారంలో విష జ్వరాలు

- మంచం పట్టిన జ్వరపీడితులు
- కొద్ది రోజులుగా కారు చీకట్లో మగ్గుతున్న గ్రామస్తులు



వీరారంలో చికిత్స పొందుతున్న జ్వర బాధితులు

మరిపెడ రూరల్: మండలంలోని వీరారం గ్రామంలో విష జ్వరాలు విజృంభిస్తున్నాయి. గ్రామంలోని ఏ ఇంటిని చూసినాఆ జ్వరంతో మూలుగుతూ మంచం పట్టిన జ్వరపీడితులు ఉన్నారు. గ్రామంలో కొద్ది రోజులుగా వీధి లైట్లు లేక ప్రజలు కారు చీకట్లో మగ్గుతున్నారు. అదేవిధంగా గ్రామంలో చెత్తాచెదారం పేరుకపోయి దుర్వాసన వెదజల్లుతోంది. దీంతో దోమలు విపరీతంగా స్వైరవిహారం చేస్తున్నాయి. దోమల కారణంగా ప్రజలు విషజ్వరాల భారీన పడ్డారు. ఏ ఇంటికి వెళ్లిన మంచం పట్టిన సంఘటనలే ఉన్నాయి. ప్రతి పది మందిలో నలుగురు జ్వరంతో క్యానల్ పెట్టుకున్న వారు గ్రామంలో దర్శనమిస్తున్నారు. కొందరికి డెంగీ జ్వరం కారణంగా ప్లేట్‌లెట్స్ క్షీణిస్తున్నాయి. ప్రాణభయంతో ప్రైవేట్ ఆస్పత్రులను ఆశ్రయించి వేల రూపాయలు చెల్లించి చికిత్స పొందుతున్నారు. దిక్కుదోచని పరిస్థితుల్లో కొందరు జ్వర బాధితులు గ్రామీణ వైద్యుల వద్ద వైద్యం పొందుతున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి గ్రామంలో వీధి లైట్లు ఏర్పాటు, పరిశుభ్రత పనులు, హెల్త్ క్యాంపు ఏర్పాటు చేయాలని గ్రామస్తులు కోరుతున్నారు.

ప్రశాంతంగా నిర్వహించుకోవాలి



సమావేశంలో మాట్లాడుతున్న డీఎస్పీ సురేష్

తొర్రూరు: గణేశ్ ఉత్సవాలను ప్రజలందరూ శాంతియుతంగా నిర్వహించుకోవాలని తొర్రూరు డీఎస్పీ వి.సురేష్ తెలిపారు. వినాయక చవితి ఉత్సవాల నేపథ్యంలో పోలీస్‌శాఖ ఆధ్వర్యంలో బుధవారం డివిజన్ కేంద్రంలోని పోలీస్‌స్టేషన్‌లో మత పెద్దలు, స్థానికులు, రాజకీయ నాయకులతో సమావేశం నిర్వహించారు. డీఎస్పీ మాట్లాడుతూ.. ఎలాంటి అల్లర్లు లేకుండా ప్రశాంత వాతావరణంలో పండుగలు జరుపుకోవాలన్నారు. సెప్టెంబర్‌లో మాసంలోనే వినాయక చవితి, మిలాద్ ఉన్ నబీ పండుగలు ఉన్న నేపథ్యంలో ఇరు మతాల వారికి శాంతియుతంగా జరుపుకోవాలని సూచించారు. డివిజన్ పరిధిలోని ఆయా ప్రాంతాల్లో గణేశ్ మండపాలను ఏర్పాటు చేసేవారు అనుమతి తీసుకోవాలని తెలిపారు. కార్యక్రమంలో సీఐ జగదీష్, ఎస్సైలు ఉపేందర్, రాంజీనాయక్, పిల్లల రాజు, సురేష్, మత పెద్దలు, నాయకులు పాల్గొన్నారు.

మట్టి నమూనాల సేకరణపై అవగాహన



అవగాహన కల్పిస్తున్న శాస్త్రవేత్త క్రాంతికుమార్

కురవి: కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నిర్వహిస్తున్న 'స్కూల్ సాయిల్ హెల్త్ ప్రోగ్రాం'లో భాగంగా బుధవారం సీరోలు మోడల్ రెసిడెన్షియల్ పాఠశాలలో ఏడో తరగతి విద్యార్థులకు మట్టి నమూనాల సేకరణపై మల్యాల కేవీకే శాస్త్రవేత్తలు అవగాహన కల్పించారు. సీరోలు మండల వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన సదస్సులో మల్యాల కేవీకే శాస్త్రవేత్త కోఆర్డినేటర్ ఎస్.మాలతి, శాస్త్రవేత్త బి.క్రాంతి కుమార్ మాట్లాడారు. కార్యక్రమంలో సీరోలు ఏఓ చాయారాజ్, ప్రిన్సిపాల్ సంతోషిణి, వైస్ ప్రిన్సిపాల్ శాలిని పాల్గొన్నారు. కాగా కురవి ఏఓ నర్సింహారావు ఆధ్వర్యంలో ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ స్కూల్‌లో అవగాహన కల్పించారు.

వీఓఏలకు కనీస వేతనం ఇవ్వాలి



కలెక్టరేట్ ఎదుట ధర్నా చేస్తున్న వీఓఏలు

నెహ్రూసెంటర్: ప్రభుత్వం ఇచ్చిన హామీ ప్రకారం ఐకేపీ వీఓఏలకు కనీస వేతనం రూ.26వేలు చెల్లించాలని వీఓఏ ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు నీలం కృష్ణవేణి, చింతా మౌనిక, సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు రాజు డిమాండ్ చేశారు. వీఓఏల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ వీఓఏల ఆధ్వర్యంలో కలెక్టరేట్ ఎదుట బుధవారం ధర్నా నిర్వహించారు. అర్హులైన వీఓఏలను సీసీలుగా పదోన్నతులు కల్పించాలని డిమాండ్ చేశారు. వీఓఏల సమస్యలను పరిష్కరించకుంటే దశలవారీగా ఆందోళనలు చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో వెలిశాల సుధాకర్, ఆకుల వసంత, హనుమంతు, భూక్య నెహ్రూ, రాధిక, మురళీ, శ్రీను, లక్ష్మీ, ఇందిరా, వీరన్న, తదితరులు పాల్గొన్నారు.

జేవీవీ మండల కమిటీ ఎన్నిక



రమేష్‌గౌడ్, అధ్యక్షుడు

తొర్రూరు: జన విజ్ఞాన వేదిక మండల అధ్యక్షుడిగా తాళ్లపల్లి రమేష్‌గౌడ్ ఎన్నికయ్యాడు. డివిజన్ కేంద్రంలోని జేవీవీ నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. గౌరవ అధ్యక్షుడిగా రాయిపల్లి యాకయ్య, కొండం వసుంధర్, ప్రధాన కార్యదర్శిగా కోటగిరి కుమార్, కోశాధికారిగా ఎద్దు వెంకన్న, ఉపాధ్యక్షులుగా పెరుమాండ్ల రమేష్, కొండం జనార్దన్, అనుమాండ్ల జ్యోతి, యాకాంబ్రం, సంయుక్త కార్యదర్శులుగా చిరగాని రమేష్, గొడిశాల నగేష్, చీకటి అశోక్, రాములను ఎన్నుకున్నారు.

అధ్యక్షుడిగా శ్రీధర్



శ్రీధర్, అధ్యక్షుడు

పెద్దవంగర: జన విజ్ఞాన వేదిక మండల నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు జిల్లా ప్రధాన కార్యదర్శి దయానంద్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. మండల అధ్యక్షుడిగా కొక్కుల శ్రీధర్, ప్రధాన కార్యదర్శిగా రాపాక కవిరాజ్ కుమార్, కోశాధికారిగా మహ్మద్ యాకుబ్, ఉపాధ్యక్షులుగా యేగేందర్, రమేష్, వల్లపు సంధ్యారాణి, సంయుక్త కార్యదర్శిగా బొమ్మెర ఎల్లగౌడ్, గాంధారి సింహాద్రి, చెకుముకి కన్వీనర్‌గా స్రవంతిలను ఎన్నుకున్నారు.

ట్రాఫిక్ నిబంధనలు పాటించాలి



రోడ్డు పక్కన షెడ్లను తొలగిస్తున్న పోలీసులు

మరిపెడ: ప్రతీ ఒక్కరు ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని సీఐ రాజ్‌కుమార్‌గౌడ్ అన్నారు. మరిపెడ మున్సిపాలిటీ కేంద్రంలోని జాతీయ రహదారి, బస్టాండ్ ప్రాంతంలో ట్రాఫిక్‌కు అంతరాయంగా ఉన్న తోపుడు బండ్లు, రేకుల షెడ్లను బుధవారం తొలగించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ. వ్యాపారులు, వాహనదారులు, ప్రజలు ట్రాఫిక్ నిబంధనలు పాటించాలన్నారు. వ్యాపారస్తులు తమ దుకాణాల ముందు రేకుల షెడ్లువేయడం, తోపుడుబండ్లు పెట్టించడం తగదన్నారు. ఇక ముందు ప్రతి రోజు ట్రాఫిక్‌పై నిఘా పెడతామన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ వెంకటస్వామి, ఎస్సై సతీష్, పీసీలు, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

అధ్యాపక పోస్టులను భర్తీ చేయాలి

కొత్తగూడ: ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో కాళీగా ఉన్న అధ్యాపక పోస్టులను వెంటనే భర్తీ చేయాలని ఎస్ఎఫ్ఐ జిల్లా కోకన్వీనర్ సూర్యప్రకాశ్ డిమాండ్ చేశాడు. బుధవారం మండల కేంద్రంలోని కళాశాల ఎదురుగా విద్యార్థులతో కలిసి నిరసన తెలిపారు. ఈసందర్భంగా ఆయన మట్లాడుతూ.. జూనియర్ కళాశాలల్లో మధ్యాహ్న భోజన పథకం అమలు చేయాలని కోరారు. కార్యక్రమంలో అనిల్, రాజేష్, సంతోష్, రాకేశ్, నితిన్ పాల్గొన్నారు.

విద్యుత్ ఉద్యమ స్ఫూర్తితో పోరాటాలు



తొర్రూరు: అమరులకు నివాళులర్పిస్తున్న నాయకులు

తొర్రూరు: ప్రజావ్యతిరేక నిర్ణయాలు తీసుకునే ప్రభుత్వాలపై విద్యుత్ ఉద్యమ స్ఫూర్తితో పోరాటాలకు సిద్ధం కావాలని వామపక్ష పార్టీల నాయకులు పిలుపునిచ్చారు. సీపీఎం, సీపీఐ, న్యూడెమోక్రసీ పార్టీల ఆధ్వర్యంలో బుధవారం డివిజన్ కేంద్రంలోని అమరవీరుల స్థూపం ఎదుట విద్యుత్ అమరవీరుల సంస్మరణ కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ.. చంద్రబాబు హయాంలో విద్యుత్ ఉద్యమంలో జరిగిన పోలీసు కాల్పుల్లో ముగ్గురు అమరులయ్యారన్నారు. వారి త్యాగాల వల్లే నేటి ప్రభుత్వాలు విద్యుత్ చార్జీల పెంపునకు జంకుతున్నాయన్నారు. కార్యక్రమంలో నాయకులు బొల్లం అశోక్, ఓమ భిక్షపతి, ఊడుగుల లింగయ్య, బందు మహేందర్, ఆలకుంట్ల సాయిలు, కిరణ్, వెంకట్‌రెడ్డి, సోమయ్య, రవి పాల్గొన్నారు. డివిజన్ కేంద్రంలోని బస్టాండ్ ఎదుట సీపీఐ ఎంఎల్ మాస్‌లైన్ ఆధ్వర్యంలో విద్యుత్ అమరవీరుల సంస్మరణ కార్యక్రమం నిర్వహించారు. ముంజంపల్లి వీరన్న, బాలు, వెంకన్న, బలరాం, అర్వపల్లి వెంకన్న పాల్గొన్నారు.

హామీల అమలు కోసం పోరాడుదాం

నెహ్రూసెంటర్: పెంచిన విద్యుత్ చార్జీలు తగ్గించాలని జరిగిన పోరాటంలో అమరులైన వీరుల త్యాగాల స్ఫూర్తితో ప్రభుత్వాలు ఇచ్చిన హామీల అమలు కోసం పోరాడాలని సీపీఐ(ఎంఎల్) మాస్‌లైన్ జిల్లా కార్యదర్శి పాయం చిన్న చంద్రన్న అన్నారు. జిల్లా కేంద్రంలోని అంబేడ్కర్ సెంటర్‌లో విద్యుత్ అమరుల చిత్రపటానికి బుధవారం నివాళులర్పించారు. కార్యక్రమంలో నాయకులు రవి, వెంకటేశ్వర్లు, సత్యం, యాకయ్య, నరసింహారావు, రంగయ్య పాల్గొన్నారు.

'ఏకీకృత విధానం మోసపూరితం'



సభ్యత్వం అందిస్తున్న యూటీఎఫ్ నాయకులు

డోర్నకల్: సీపీఎస్ స్థానంలో ఏకీకృత పెన్షన్‌ను కేంద్రం ప్రకటించడం మోసపూరితమని టీఎస్ యూటీఎఫ్ జిల్లా అధ్యక్షుడు ఎం.మురళీకృష్ణ అన్నారు. మండలంలోని పలు జెడ్పీహెచ్ఎస్‌లతోపాటు ప్రభుత్వ పాఠశాలల్లో బుధవారం యూటీఎఫ్ సభ్యత్వ నమోదు కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా మురళీకృష్ణ మాట్లాడుతూ.. కంట్రిబ్యూటరీ పెన్షన్ విధానానికి మరో పేరుతో ఏకీకృత పెన్షన్ అమలు చేస్తూ మోసం చేయాలని ప్రయత్నిస్తున్నారని తెలిపారు. కార్యక్రమంలో జిల్లా ఆడిట్ కమిటీ కన్వీనర్ జీ.వివేక్, నర్సింహారావు, మండల అధ్యక్ష, కార్యదర్శులు అబ్దుల్ అజీజ్, శివప్రసాద్, వెంకటప్పయ్య, శ్రీనివాస్ పాల్గొన్నారు.

విజయమే లక్ష్యం

దంతాలపల్లి: త్వరలో జరిగే స్థానిక సంస్థల ఎన్నికల్లో విజయమే లక్ష్యంగా ప్రతీ బీజేపీ కార్యకర్త కృషి చేయాలని పార్టీ జిల్లా అధ్యక్షుడు యలమంచిలి వెంకటేశ్వరరావు అన్నారు. మండలంలోని రేపోణి గ్రామంలో బుధవారం కోఆపరేటివ్ మాజీ డైరెక్టర్ మోహన్‌చందర్ ఆధ్వర్యంలో సుమారు 20మందికి వెంకటేశ్వరరావు కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి ధర్మారపు వెంకన్న, మండల అధ్యక్షుడు గుండగాని భరత్, అధికార ప్రతినిధి ఇందుభారతి, కృష్ణమూర్తి, కొమ్ము శోభన్, సత్యనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

నాణ్యమైన ఆహారం అందించాలి



మధ్యాహ్న భోజనం పరిశీలిస్తున్న ఎంపీడీఓ

దంతాలపల్లి: పాఠశాలలలో విద్యార్థులకు నాణ్యమైన ఆహారం అందించాలని ఎంపీడీఓ వివేక్ రామ్ అన్నారు. మండలంలోని బీరిశెట్టిగూడెం గ్రామంలో గల ప్రాథమికోన్నత పాఠశాలను బుధవారం ఆయన సందర్శించారు. కార్యక్రమంలో హెచ్ఎం రామాచారి, ఉపాధ్యాయులు, పాల్గొన్నారు.

ఆరోగ్య ఉపకేంద్రం పరిశీలన

మండలంలోని దాట్ల గ్రామంలో 'ఆకతాయిలకు అడ్డాగా ఆరోగ్య ఉపకేంద్రం' అనే శీర్షిక మంగళవారం ప్రచురితమైన విషయం విధితమే. స్పందించిన ఎంపీడీఓ వివేక్‌రామ్ ఎంపీఓ అప్సర్‌పాషాతో కలిసి బుధవారం ఆరోగ్య ఉపకేంద్రాన్ని పరిశీలించారు. అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వారిని వదిలిపెట్టే ప్రసక్తే లేదన్నారు. వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు

సంక్షిప్త సమాచారం

ధ్వజస్తంభం ప్రతిష్ఠాపన తేదీని ప్రకటించండి



గార్ల: మర్రిగూడెం వెంకటేశ్వర స్వామి దేవాలయంలో ధ్వజస్తంభ పునఃప్రతిష్ఠ కార్యక్రమ తేదీని ఎండోమెంట్ అధికారులు త్వరగా ప్రకటించాలని దేవాలయం నిర్మాణ దాత ఎన్నారై పులి ప్రమీలారెడ్డి కోరారు. బుధవారం దేవాలయం ప్రాంగణంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడారు.

పండ్ల మొక్కల పంపిణీ

తొర్రూరు రూరల్: గ్రామాల్లో పచ్చదనం, పరిశుభ్రతే బాలవికాస స్వచ్ఛంద సంస్థ లక్ష్యమని సంస్థ మేనేజర్ వై.రమా అన్నారు. బుధవారం మండలంలోని అన్ని గ్రామాల్లోని ప్రజలకు బాల వికాస సంస్థ ఆధ్వర్యంలో కొబ్బరి, మామిడి, సపోటా, జామ వంటి మొక్కలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో సంస్థ ప్రతినిధులు మద్దెల రమా, శైలజ, శోభ, రమేశ్ పాల్గొన్నారు.

వైద్యశిబిరం

కేసముద్రం: మండలంలోని కోరుకొండపల్లి గ్రామంలో ఇనుగుర్తి పీహెచ్‌సీ ఆధ్వర్యంలో వైద్య శిబిరాన్ని బుధవారం ఏర్పాటు చేశారు. మెడికల్ ఆఫీసర్ సురేష్ వైద్య పరీక్షలు నిర్వహించి, పలువురి రక్తనమూనాలను సేకరించారు. అలాగే మండలంలోని కోరుకొండపల్లి గ్రామంలో వైద్య శిబిరం నిర్వహించారు. కార్యక్రమంలో హెచ్ఈఓ భిక్షపతి, ఏఎన్ఎం మంజుల, సుజాత, స్వరూప పాల్గొన్నారు.

మధ్యాహ్న భోజనానికి నిధులు పెంచాలి

కురవి: మధ్యాహ్న భోజన పథకానికి నిధులు పెంచాలని ఎస్ఎఫ్ఐ జిల్లా కన్వీనింగ్ కమిటీ సభ్యుడు కొలిపాక వీరేందర్ అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని ప్రభుత్వ పాఠశాలల్లో సంఘం ఆధ్వర్యంలో సర్వే చేశారు. అనంతరం సంఘం సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో ఉజ్వల్, యశ్వంత్, నరేష్ పాల్గొన్నారు.

సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ

కురవి: ఎమ్మెల్యే రాంచంద్రునాయక్ ఆదేశాల మేరకు బుధవారం సీఎంఆర్ఎఫ్ చెక్కులను కాంగ్రెస్ మండల ప్రధాన కార్యదర్శి అవిరె మోహన్‌రావు లబ్ధిదారులకు పంపిణీ చేశారు. కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షుడు బాలగాని శ్రీనివాస్, నాయకులు వీరభద్రం, తుకారాంనాయక్ పాల్గొన్నారు.

'విద్యతోనే సమాజాభివృద్ధి'

కురవి: విద్యతోనే సమాజాభివృద్ధి జరుగుతుందని రిటైర్డ్ హెచ్ఎం, గిరిజన సామాజిక చైతన్య వేదిక వ్యవస్థాపకుడు గుగులోత్ కిషన్‌నాయక్ అన్నారు. బుధవారం సీరోలు మండలం కొత్తూరు(సీ) ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు నోట్‌బుక్స్, పెన్నులు, పెన్సిల్స్, కలర్ బాక్స్‌లను పంపిణీ చేశారు. కార్యక్రమంలో హెచ్ఎం సింగం మనోహర్, హైస్కూల్ ఇన్‌చార్జ్ హెచ్ఎం వీరన్న, ఉపాధ్యాయులు రమేష్, బాలాజీ, అమితాబ్, తదితరులు పాల్గొన్నారు.

గుంతల పూడ్చివేత



కురవి: సీరోలు మండలం ఉప్పరిగూడెం గ్రామంలోని ఖమ్మం జాతీయ రహదారిపై ఏర్పడిన గుంతలను గ్రామానికి చెందిన సముద్రాల బాలయ్య సొంత ఖర్చులతో సిమెంట్‌తో పూడ్చించి మానవత్వాన్ని చాటుకున్నాడు.

ఇసుక అక్రమ రవాణాకు అడ్డుకట్ట

నెల్లికుదురు: మండలంలోని వివిధ గ్రామాలల్లో ఆకేరు వాగు పరిసర ప్రాంతాల నుంచి అక్రమంగా ఇసుక రవాణాకు అడ్డుకట్ట వేసేందుకు కందకాలు తవ్విస్తున్నట్లు తహసీల్దార్ కోడిచింతల రాజు బుధవారం తెలపారు.

సెల్‌ఫోన్ల అప్పగింత

డోర్నకల్: డోర్నకల్‌తోపాటు మల్లాయికుంటతండాకు చెందిన ఇద్దరు వ్యక్తులు పోగొట్టుకున్న సెల్‌ఫోన్లను డోర్నకల్ పోలీసులు బాధితులకు అప్పగించారు. డోర్నకల్‌కు చెందిన రాకేష్‌జైన్, మల్లాయికుంటతండాకు చెందిన బానోత్ వీరన్నలకు చెందిన సెల్‌ఫోన్లు కొద్ది రోజుల క్రితం పోగొట్టుకోగా సీఈఐఆర్ ద్వారా డోర్నకల్ పోలీసులు సెల్‌ఫోన్లను స్వాధీనం చేసుకున్నారు. బుధవారం డోర్నకల్ సీఐ రాజేష్ బాధితులకు అప్పగించారు.

మందు పిచికారీ చేసి నిరసన



నెహ్రూసెంటర్: మహబూబాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని వార్డుల్లో అభివృద్ధి కుంటుపడిందని, వార్డుల అభివృద్ధికి చర్య తీసుకోవాలని 23వ వార్డులో సీపీఐ నాయకుడు చింతకుంట్ల వెంకన్న స్వయంగా పిచ్చిమొక్కలపై బుధవారం మందుపిచికారీ చేసి నిరసన తెలిపాడు.

డీఏఓను కలిసిన ఫర్టిలైజర్ యూనియన్ బాధ్యులు

మరిపెడ రూరల్: జిల్లా వ్యవసాయ శాఖ అధికారి (డీఏఓ)గా బాధ్యతలు చేపట్టిన విజయనిర్మలను మండల ఫర్టిలైజర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు కాలం శ్రీనివాస్‌రెడ్డి బుధవారం మర్యాదపూర్వకంగా కలిశారు. కార్యక్రమంలో సోమయ్య, కృష్ణమూర్తి, హరీశ్, రమేష్‌రెడ్డి పాల్గొన్నారు.

కవిత విడుదలపై సంబురాలు

పెద్దవంగర: బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత బెయిల్‌పై విడుదల కావడంపై హర్షిస్తూ బుధవారం మండల కేంద్రంలోని ఎక్స్‌రోడ్డు వద్ద బీఆర్ఎస్ నాయకులు టపాసులు కాల్చి ఆనందం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు ఈదురు ఐలయ్య, రామచంద్రయ్య శర్మ, నాయకులు శ్రీరాం సంజయ్, కనుకుంట్ల వెంకన్న పాల్గొన్నారు.

బాధిత కుటుంబాలకు ఆర్థికసాయం



గార్ల: నగదు అందజేస్తున్న బాల్యమిత్రులు

గార్ల: గార్లలోని జీవంజిపల్లి గ్రామానికి చెందిన లాయర్ జంజాల యాదగిరిరావు ఇటీవల మృతిచెందడంతో, అతడితో కలిసి చదువుకున్న బాల్య మిత్రులు బాధిత కుటుంబ సభ్యులకు బుధవారం రూ.35,000 నగదు అందజేశారు. కార్యక్రమంలో బాల్య మిత్రులు పీఏసీఎస్ చైర్మన్ వడ్లమూడి దుర్గాప్రసాద్, మాచర్ల సుందర్‌కుమార్, షేక్ బుడాన్, సూత్రం శ్రీనివాస్, మల్లోజు శ్రీనివాస్ పాల్గొన్నారు.

కేసముద్రం: మండలంలోని అర్పనపల్లి గ్రామానికి చెందిన ఫీల్డ్ అసిస్టెంట్ కల్వగురి రవి ఇటీవల మృతి చెందాడు. ఈమేరకు జిల్లాలోని ఈజీఎస్‌లో పనిచేస్తున్న పలువురు ఏపీఓలు, ఈసీలు, టీఏలు, సీఓలు, ఫీల్డ్‌అసిస్టెంట్‌లు కలిసి రూ.33,600లను బుధవారం బాధిత కుటుంబానికి అందజేశారు. కార్యక్రమంలో ప్రదీప్‌కుమార్, మంచాల కుమార్, రమేష్, శ్రీనివాస్ పాల్గొన్నారు.

స్పాట్ అడ్మిషన్లు

మహబూబాబాద్ అర్బన్: జిల్లా కేంద్రంలోని జేఎన్‌టీయూ ఇంజనీరింగ్ కళాశాలలో మొదటి సంవత్సరంలో నేటి నుంచి సెప్టెంబర్ 2వరకు స్పాట్ అడ్మిషన్లు నిర్వహిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ బలరాం నాయక్ బుధవారం తెలిపారు. కళాశాలలో సీఎస్ఈ డేటా సైన్స్ ఈసీఈ, ఈఈఈ, గ్రూప్‌లో అర్హులైన విద్యార్థులకు అడ్మిషన్లు అందిస్తామన్నారు. వివరాలకు 90000 49334, 97051 05317 ఫోన్ నంబర్లను సంప్రదించాలన్నారు.

మెరుగైన వైద్యం అందించాలి

తొర్రూరు: జ్వరాలతో ప్రజలు ఇబ్బందులు పడుతున్న తరుణంలో ప్రభుత్వ ఆస్పత్రిలో పేదలకు మెరుగైన వైద్యం అందించాలని మున్సిపల్ కమిషనర్ శాంతికుమార్ తెలిపారు. డివిజన్ కేంద్రంలోని ప్రభుత్వ ఆస్పత్రిని ఆయన సందర్శించి, జ్వర పీడితుల వివరాలు అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో ప్రియాంక, రాజు, దేవేందర్ పాల్గొన్నారు.

పంచాయతీ కార్యాలయం ముట్టడి

గార్ల: బుడిగ జంగాల కులస్తుల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ బుధవారం ముల్కనూరు పంచాయతీ కార్యాలయంను ముట్టడించారు. ఈసందర్భంగా సీపీఎం జిల్లా నాయకుడు శ్రీనివాసరావు మాట్లాడారు. బుడిగ జంగాల సమస్యలు పరిష్కరించాలన్నారు. అనంతరం డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని పంచాయతీ కార్యదర్శి రామకృష్ణకు అందజేశారు.

ఘనంగా బోనాలు

గార్ల: గార్లలోని అంబేద్కర్‌నగర్‌లో బోనాల పండుగను బుధవారం ఘనంగా జరుపుకున్నారు. మహిళలు బోనాలు ఎత్తుకొని గార్ల పురవీధుల్లో నృత్యాలు చేస్తూ ఊరేగింపు నిర్వహించి, ముత్యాలమ్మకు మొక్కులు చెల్లించారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ గంగావత్ లక్ష్మణ్‌నాయక్, పోతుల నర్సింహరావు, వేశమల్ల రాజశేఖర్, తదితరులు పాల్గొన్నారు.

వీహెచ్‌పీఎస్ ఆవిర్భావ వేడుకలు



నెహ్రూసెంటర్: జెండా ఎగరవేస్తున్న నాయకులు

నెహ్రూసెంటర్/కేసముద్రం/గూడూరు: ఆయా మండల కేంద్రంలో వీహెచ్‌పీఎస్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను సంఘం ఆధ్వర్యంలో బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సంఘం జెండాను ఎగరవేశారు. కార్యక్రమంలో ఎంఎస్‌పీ జాతీయ నాయకుడు గుగ్గిళ్ల పీరయ్య , వీహెచ్‌పీఎస్ రాష్ట్ర నాయకుడు పాషం సాంబయ్య , రాష్ట్ర కోకన్వీనర్ పోలెపాక శంకర్, మండల అధ్యక్షుడు కొనగంటి వెంకన్న, నాయకులు రజియా, వినోద్‌రెడ్డి, తిరుపతి, తదితరులు పాల్గొన్నారు.